# యేరగా - తెప్పా - మనిషి

శేషమ్మకి ఆ పేరు బాగా ఆలోచించే పెట్టి వుండాలి. ఆదిశేషునికి వేయినాలుకలు, శేషమ్మ తన ఒక్క నాలుకే పలు రకాలుగా తిప్పగలదు. నాలిక్కి నరం లేదని సామెత నాలుకా తాటి పట్టా అంటారు.

పంచాబ్దింబుల శేషమ్మ తన ప్రతిభ పెద్దల యెదుట చూపింది వాళ్ళనాన్న మెమ్మోరియల్ టీ లెక్కలు, కూతురుకి మూడో యేటనించే నోటి లెక్కలు నేర్పాడు.

బళ్లో జేరింది శేషమ్మ. స్టెప్స్ వేయటం సరిగా రాక పోయినా, క్లాసులో నోటినే లెక్కలు చేసి, జవాబులిచ్చి, పంతులమ్మని ఆశ్చర్యంలో ముంచింది. ప్రతీయేడూ పైనల్సులో లెక్కల్లో ఫస్టుమార్కు కొట్టింది.

తోటిపిల్లలకి అసూయ కలిగి, నోట్సు, అరువివ్వటం మానేశారు. ఫెయిర్ కాపీతీసిన సైన్సు పాఠాలు, వ్రాసుకునిస్తానని అడిగి తీసుకుని తిరిగి యిచ్చేదిగాదు. శేషమ్మతో వైరం కన్నా, లెక్కలు నేర్పమని అడిగి చెప్పించుకుంటే లాభమని కనిబెట్టాయి తోటిపిల్లలు.

కలవారి అమ్మాలతో చెలిమి చేసి, చేబదుళ్ళడిగి తీర్చేది మంచి దుస్తులేసుకున్న క్లాస్‌మేట్‌ని అడిగింది.

"సీతా! ఓసారి నీ దుస్తులరువిస్తావా? నేను 'వరవిక్రయం' నాటకంలో 'కాళింది' వేస్తున్నాను మళ్లా యిచ్చేస్తాను." వాటిని తిరిగి యివ్వలేదు సీత తన తండ్రితో చెప్పింది. ఆయనకు కోర్టులో వుద్యోగం.

"నాన్నా శేషు నా కొత్తగుడ్డలు వేషం వేయటానికని తీసుకుని వెళ్లైనా తిరిగి యివ్వలేదు."

శేషమ్మ తండ్రి మాట పడలేదు. శేషుని పట్టుకున్నాడు. 'వేషం వేయటానికి తీసుకున్న దుస్తులేవీ?' తండ్రి తత్త్వం బాగా తెలుసు శేషుకి, కొత్తదుస్తులు పూడిపడిన్లై.

సినిమా చూద్దాం తోడురమ్మనే వారు ఫ్రెండ్సు. "టికెట్టు తెస్తా యిటియ్యి." అని నోటందుకునేది, చిల్లర తెచ్చియివ్వదు. యెవరూ సినిమాకు రమ్మనకపోతే, వారింటికెళ్ళి,

"మీ అమ్మాయి నీరజ ఆ రెస్టారెంటులో కనబడిందండీ, పక్కనే యెవరో వున్నారు. ఒక్కతేనే వెళ్ళగూడదు అంటే, కొట్టింది." అని చెప్పి నవ్వుకుంటూ వెళ్ళిపోయేది.

'తులాభారంలో' సత్యభామ వేసింది. యస్సైని కూతురు మాలిని కృష్ణుడు. అనివర్సరీ జరిపారు. నాటకం ముగియగానే మాలిని నగలిచ్చేయలేదు, శేషూ కనబడలేదు. తండ్రితో చెప్పింది మాలిని.

నాన్నా! నాటకం అయిపోగానే యిచ్చేస్తానంటే సత్యభామ వేషం బాగుందని పెట్టానునాన్నా. మాయమవుతుందనుకోలేదు."

తండ్రి నవ్వాడు, నేర్పుగా శేషు తండ్రిని లాకప్ లో వుంచాడు. శేషుతండ్రి కూతుర్ని పిలిపించి తనపక్కన కూచోమని తాను బయటికి వెళ్ళబోయాడు.

"గోల్డ్‌కవరింగ్ నగలనుకుని, యిస్తాలే అన్నాను. రేపు యీయచ్చులే అనుకుని, పరీక్షలు వ్రాస్తూ మరిచిపోయినాను." అని నవ్వింది, సొమ్ము వాపస్ చేశాడు తండ్రి.

కూతురింకా కీర్తి తేకముందు శేషు తండ్రి సంబంధం అందగానే శేషుకి పెళ్ళి అయిందనిపించి పెద్దల ఆశీర్వచనం అందించాడు, యముడులాంటి మొగుణ్ణిచూసి, శేషు అంపకాల నాడు అందర్నీ కౌగలించుకుని యేడవక, తండ్రిని దూషించి తన యింటికి రావద్దని చెప్పింది.

శేషుమొగుడు భీమారావు, మాంచి వొడ్డూ పొడుగూ పసి మీ, తీరైన విగ్రహం, భీమా సంస్థయేజెంటు. తాను మొగుడు ననీ పెళ్ళామనేది అణిగి వుండాలని ఋజువు చేశాడు. యెదురు తిరిగినా, బద్ధకించినా, యెవరింటికెళ్ళినా, బాదిపని చేయించి, పిండివంట గూడా చేయించి భోంచేసి విశ్రాంతి తీసుకొనేవాడు. తండ్రిని రావద్దన్నది గదూ, ఆయన రానేలేదు. ఈమె కంప్లె యింటు వినేవారూ లేరు.

సంసారవతి అయింది, యేటా దుండుముక్కలాంటి పిల్లో పిల్లవాడో కలిగేవారు.

శేషమ్మ తీపి చేయటంలో ఘనత సంపాయించింది. జాంగ్రీ, జిలేబీ, పేణీలూ, అరిశలూ, బర్ఫీ అలా చేస్తూ వుంటుంది. యేమీ చేయలేకపోతే, కొబ్బరి లౌజన్నా చేసేది. పొంజీపూరీలు, కరకరలాడేవి నేతితోనే చేస్తుంది. పిల్లలూ మొగుడూ మెక్కే శేవాళ్ళు.

పాపం భీమారావు పడకవేశారు. డాక్టరుచూసి, అతిసార వ్యాధి వుందనీ, తెలుసుకోలేదనీ, గుండెపోటు వచ్చిందనీ, చల్లగా చెప్పాడు.

"నలభై యేళ్ళలోపునే వచ్చింది భీమారావ్! మళ్ళా వస్తే తట్టుకోలేవు, తూకం బాగా తగ్గాలి. గోధుమరొట్టెలూ, మజ్జిగా ఆహారం శేషమ్మగారూ తీపి పెట్టకండి." అని సలహాయిచ్చాడు.

కేజీ బియ్యపు అన్నం, పప్పుముద్దా, పెరుగూఅన్నం స్వాహా చేసే భీమారావుకి, పెనంమీద కాల్చిన గోధుమరొట్టె తిని నీళ్ళుచల్లగా తాగాల్సిన వచ్చేప్పటికి బెంగ పట్టుకున్నది. శేషమ్మ మొగుడి దిగులు మొహం చూసి నవ్వింది.

"తీపి మెక్కరాదు, కుండెడన్నం గుటుకూ గుటుకు మింగేయరాదన్నాడు గానీ కొంచెం తినచ్చు." అని ఓదార్చింది.

కఠినపచ్చం చేసిన భీమారావుకి భార్యమాటలు ఆనందమిచ్చాయి. తూకం తగ్గలేదు.

'కడుపులో తిప్పుతున్నది, వికారంగా వున్నది, నెయ్యి కల్తీ నేయ్యేమో' అన్నాడు.

శేషమ్మ మందు మింగించింది. తగ్గినట్టేతగ్గి గంటకల్లా హార్టెటాక్ వచ్చింది. "అపపచ్చం చేయించింది." అనుకున్నాడు. శేషమ్మ మొహం చూశాడు. పిల్లలు జాగర్త అన్నాడు.

యెంత చెడ్డదయినా, 'కుమాతా నభవతి' అని శంకరులు అన్నా రనుకుంటూ, కన్నుతోపాటే నోరూ మూసుకున్నాడు.

శేషమ్మ వలవలా యేడ్చింది. ఫళఫళా తిట్టింది విలవిల లాడింది. లో లోన సంతోషించినా,

"హఠాత్తుగా తనదేవతాను చూసుకున్నాడు, అన్యాయం చేశాడు. నన్నేనాడూ సుఖపెట్టలేదు" అన్నది. మంగల సూత్రాల గొలుసూ, మంగళసూత్రాలూ అమ్మించి కర్మలు యధావిధిగా చేయమన్నది.

పొరుగామె సుందరమ్మకు పిల్లలులేరు. మొగుడుచాల్లే అనుకుంటే, ఆర్టీసీబస్సుతాకి ప్రమాదంలో పోయాడు. రిటైర న్నా కాలేదు.

"యేనాడూ సుఖపెట్టనిదీ, యేటా యెట్లా పిల్లలుకన్నావే శేషమ్మా. యేనాడన్నా వుపోష్యం చేశావా?" అన్నది. జుట్టు తీయించుకోకు. అనవసరం అన్నది.

శేషమ్మ ముక్కూ మూతీవిరిచింది. తలతాటించింది

'అదేం సుఖం గాదండీ! కండకావరం, మదం, వాళ్ళ మేనబావ, మాఆయన్ని సెక్సు మానియా వున్నాదని గేలిచేస్తే నవ్వారు. జుట్టుతీయిస్తే తీయించనీ, మరీ బావుంటుంది. ము సుగు సవిరించుకుంటుంటే యెంత బావుటుందీ, తట్టెడుజుట్టూ దువ్వుకోలేక అవస్థగా వున్నది. ముసుగులో గుద్దులాట బావుం టుంది. ముసుగుచాటున యేంచేసినా పర్మిషనిస్తారు.' అంటూ నవ్వూ యేడుపూ కలిపింది శేషమ్మ.

## 2

పెద్దకొడుకు పేరు సాగర్, పోలికతండ్రిదైనా, తెలివితేటలు తల్లివే, పందొమ్మిదేళ్ళకే లెక్కలతో, యెమ్మెసీ ఫస్టున వచ్చాడు, పైలట్‌గా వెళ్లాలని వుబలాట పడుతున్నాడు. ధరావతు కట్టి పెయిటింగు క్లబ్‌లో మెంబరుకావాలి, ట్రైనింగిస్తారు. తల్లితో చెప్పుకున్నాడు.

"పైలట్టుకి జీతమెంత?" అన్నదాశగా.

ధరావతుకి డబ్బు అందిస్తుందని తెలియగానే, సాగర్ మొహం వెలిగిపోయింది.

'రెండువేలు, విదేశాలు చూసిరావచ్చు. భీమా చేయిస్తారు. ప్రమాదం జరిగితే భీమా డబ్బువస్తుంది' అన్నాడు. తల్లివేపే చూస్తూ కూచున్నాడు.

రహస్యంగా, చిన్న హోటల్ నడిపిస్తున్నది శేషమ్మ, దానిమీద వచ్చిన డబ్బునీ, అవసరానికి అప్పుఅడిగితే యిచ్చిందీ, దానిమీద వడ్డీ నోటితోనే కట్టింది, వసూలు చేసేందుకు దస్తావేజులున్నాయి, అలా వచ్చిన డబ్బునీ కొడుకుమీద ఇన్‌వెస్ట్ చేసింది శేషమ్మ. తానంటే చాలా ప్రేమ అనుకున్నాడు సాగర్.

ఆర్నెల్లకే ట్రెయినింగు అయిపోయి, మెప్పు పొంది, కో పైలట్ అయినాడు సాగర్. అందమైన హవాయి సుందరిని పెళ్ళాడాడు. ఉద్యోగం పర్మనెంటు కాబోతున్నది. సాగరునికి

సాగర్‌ని చూస్తేముద్దు వచ్చింది. ఇంతమటుకు ఒక్కప్లేనూ క్రాష్ కాలేదని మెచ్చాడు. పసిఫిక్ దాటుతుండగా పెద్ద తుపాను వచ్చింది. ప్లేన్‌లో యేదో ట్రబుల్ వచ్చింది. గిరగిరా తిరుగుతూ పడిపోయింది. సాగరానికి అడుక్కి పోయింది. టెర్రరిస్టులు శాబొటేజ్ చేశారని విచారణలో తేలింది. ఎయిర్‌హోస్టెసూ పోయింది.

వార్త అందగానే శేషమ్మ తల నేలకేసి కొట్టుకున్నది. బొప్పి కట్టింది, తలచిట్లింది, ముసుగు చెదిరింది. మెడలోని రుద్రాక్షతావళం వెనక్కు పోయింది.

'వాడు గాదు సముద్రంలో పడింది, నన్ను నట్టేట్లోకి తోశాడు' అని శోకాలు పెట్టింది.

తోటికోడలు సూరమ్మ శేషమ్మ తల మెత్తని వొడిలో వుంచుకుని తుడిచింది. నీరు సున్నం వేసింది బొప్పికట్టినచోట చిట్లినచోట మందురాచింది.

"ఓ ఘాయిత్య మెందుకే చేస్తావు అక్కా! భీమా డబ్బు వస్తుందన్నాడు, సాగర్. పెద్దజీతం చూసి పోనిచ్చావు, ఆనాడే తల పగలగొట్టుకుని, భయపెట్టి మేష్టరు వుద్యోగం చాలులే అనక పోయావూ, దగ్గరే వుండేవాడు."

సూరమ్మకి ఒక్కడే కొడుకు, బియే డేకి డేకి యేడేళ్ళు చదివాడు. సూరమ్మ తన అన్నతో చెప్పి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో గుమస్తాగా వుద్యోగం యిప్పించింది.

## 3

తగిలిన వేలుకే తగులుతుంది. నేరపరిశోధక శాఖవారు హోటల్‌పై మెరుపుదాడి చేసి, అంతర్లీంగా విలాసగృహం రన్నవుతున్నదాని కేసు బనాయించారు. శేషమ్మ దాయాది అన్న దాన్ని రన్ చేస్తున్నాడు. డబ్బుతో సహా లంకకు పరారైనాడు.

శేషమ్మ చలించలేదు, తన పేరు పేపర్లో పడనీయలేదు. పైకి పొక్కనీయలేదు. డబ్బు వదిలింది, బిజినెస్ ఆగిపోతేనేం ఘరానా వున్నది.

మరీ దగ్గర బంధువులు సంతాపం వెలిబుచ్చారు.

"ఇదంతా ఆ ఎయిర్ హోస్టెస్‌ను వరించటంతో వచ్చింది. నష్టజాతకరాలు, అందివచ్చిన కొడుకు చావుకదే కారణం" అన్నది.

సాగర్ భీమా డబ్బు తల్లికే చెందాలని వ్రాశాడు. శేషమ్మ ను వెతుకుంటూ ఆ భీమాడబ్బు వచ్చేసింది.

బంధువులు ఆ డబ్బును వడ్డీకివ్వనీక, సాగర్ తరువాత యిద్దరాడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయించారు. తిరుపతి దేవస్థానంలో చౌకగా జరిపించారు. మిగిలిన డబ్బుపెట్టి అందమైన చిన్న యిల్లు అమ్మకానికొస్తే కొనిపించారు. కొంతభాగం అద్దెకిచ్చే సింది శేషమ్మ. సంసారసాగరంలో సంతోషమనే పడవ యెక్క గలిగింది.

అనాడు చల్లగా వరండాలో కూచుని, భ్రమర గీతాలూ, గోపికా గీతాలూ పాడుతున్నది శేషమ్మ. యెదురుగా తోటికోడలు, వంతపాడు తున్నట్టు, చివరిలైను అందుకుని పాడుతూ వత్తులు లెక్కపెడుతున్నది.

అంగనా మంతనా మంతరే మాధవో
మాధవం మాధవం చాంతరేణాంగినా
ఇత్థ మా కల్పితే మండలే మధ్యగౌ
సంజగౌ వేణునా దేవకీ నిందనః.

శేషమ్మ చేతివేళ్లు కదులుతున్నాయి, మనసులో వడ్డీ కడుతున్నది.

ఒకబ్బాయి, బక్కగా నీరసంగా వుండి, వెలిసి మాసిన గుడ్డలూ, సంస్కారంలేని జుట్టూ, వచ్చి నిలబడ్డాడు. నాయుడమ్మ తన నౌకరుచేత వడ్డీ పంపించా డనుకున్నది శేషమ్మ.

ఆ అబ్బాయి నమస్కారం చేశాడు.

"బికామ్ ఆఖరియేడు చదువుతున్నానండీ. డబ్బు యిబ్బందిలో వున్నాను. ఫీజు కట్టాలి, యేదైనా పని చూపిస్తారనీ లేదా రోజుకోపూట తిండిపడేయిస్తారని ఆశతో వచ్చాను." అని తలవంచుకున్నాడు.

'వీడికి నా సమర్థతా గుట్టూ యెలా తెలిసిందో' అనుకున్నది. పెళ్ళీడొచ్చింది దానికి.

శేషమ్మ వోసారి తోటికోడల్ని చూసింది. అబ్బాయిని చూసింది. నవ్వుతూ అన్నది.

'పిల్లనిచ్చి పెళ్ళి చేస్తాను నాకు సాయంగా వుంటావా?'

అబ్బాయి తలెత్తి మళ్ళా నమస్కారం చేశాడు.

'వుంటానండి.' నిదానంగా తలూపాడు.

తోటికోడలు నోరు వెళ్ళబెట్టింది, దవడలు నొక్కుకున్నది. ఆ అబ్బాయి వెళ్ళిపోయాడు.

"అదేమిటే శేషమ్మా! వాడి కులగోత్రాలు విచారించవూ?" అన్నది.

## 4

బికామ్ ఫస్టున పాసై సిరిని పెళ్ళాడి శేషమ్మకి సాయం వుండిపోయాడు, రత్నం. అప్పు వసూలుచేసేవాడు, వడ్డీకడతాడు, జమా ఖర్చులు రాస్తాడు, ఇంటికి సరుకులు తెస్తాడు. నెమ్మదిమీద, కో-అపరేటివ్ సొసైటిలో వుద్యోగం సంపాయించాడు. తన మొహాన కట్నం లేదుగనుక తోడళ్ళుళ్ళకీ లేకుండా చేశాడు. శేషమ్మ అడిగినమీదట, క్లర్కు అబ్బాయినీ, పిడబ్లుయుడిలో మరొక క్లర్కునీ పట్టుకొచ్చాడు. పొదుపుగా యిద్దరు మరదళ్ళకీ ఒక్కసారే పెళ్ళి జరిపించాడు.

రెండవ బావమరిది వైద్యం చదువుతానంటే, డొనేషన్ కట్టించి చదువుకోమన్నాడు. చివరిమరిదికి స్కాలర్ షిప్ వచ్చింది. స్టేట్స్‌కి వెళ్ళాలి,

"అమ్మ యివ్వనన్నది బావా? పోనువ్వు అప్పుగానైనా యియ్యి." అని చేయి జాపాడు, రత్నం పోశాడు.

రత్నం మేనత్త పోతూ, తనకి తద్దినాలు పెట్టేషరతుమీద తన యకరం భూమీ రత్నానికి చెందేట్టు వీలురాసి రిజిష్టరు చేయించి పోయింది. తను పడిన కష్టాలు మరిచాడు రత్నం. యెక్కడో గ్రామంలో వున్న విధవ్వకీ, వృద్ధుడై మంచంలో వున్న తండ్రికీ డబ్బు పంపసాగాడు. పెళ్లాం ముద్దుముచ్చటలు చూడ పాగాడు.

విధికి, రత్నం పచ్చ చూసి, కన్ను కుట్టిందా అన్నట్టు సిరికి నెలలునిండి కాన్పు కష్టమై, ఆయుధం వాడాల్సివచ్చింది ఫోర్సెప్సు సరిగా కడగబడలేదేమో. పదిరోజులు లోపల సెప్టిక్ ఫీవరొచ్చి పోయింది. అదే వార్డులోని, మరో ఆరుగురు బాలింతలు కూడా ప్రమాదావస్థలో వున్నారు. స్టాఫ్‌మీదకి కేసు యెక్కింది.

"గుమ్మడిపండల్లేవున్న మనుమడిని చూసి పూరడిల్లక, శేషమ్మ, అల్లుడిని దూషించింది.

'నాకు పన్నెండు కానుపులు కాలేదూ? ఒక్కసారీ ఆసుపత్రి ముఖంయెరగను. మాకు అనవాయితీ లేదంటే విన్నావా? నీ చేతులు పడిపోనూ. నా బిడ్డను ఆస్పత్రి కప్పగించావు.'

రత్నం మాటపడి పూరుకుంటే సరిపోయేది. ఇంటికి రాగానే సేదదీర్చి ఆదరించే సిరిపోయింది. అతను నీళ్ళుగారిపోయాడు. తలతిరుగుతున్నది.

"మీరేగదండీ, బిడ్డ తిరగటం లేదనీ, వెవ్వాలాగిపోతున్నాయనీ పూదర పెట్టారు. ఇరుగుపొరుగు వృద్ధస్త్రీల సలహామీదా, మీ పర్మిషనుతోనూ ఆస్పటల్లో చేర్పించాను. ఇలా అవుతుందని కలన్నా రాలేదు" అన్నాడు.

## 5

స్టేట్స్‌నించి కొడుకు వుత్తరం వ్రాశాడు శేషమ్మకి.

'ఇక్కడొక సేల్స్‌గళ్, మనవాళ్ళే, నన్ను పెళ్ళాడింది. ఇంటికి రాలేదు, యేమీ పంపలేను. బావ నిన్ను దయగాచూస్తూ సాయంగా వున్నాడుగదా.' ఇది చదివి, మండిపడ్డది శేషమ్మ. వేలు సంపాయించి పంపుతాడనుకుంటే యిదా నిర్వాకం. రత్నంమీద విరుచుకుపడింది.

'ఇది నీ పనే, డబ్బు అందకుండా చేస్తే, నా కొడుకు యింటిపట్టున వుండేవాడు. నామీద నేరాలు చెప్పి మనసు విరిచేశావు.'

రోజులు నెట్టుతున్నాడు రత్నం, మరదలూ తోడల్లుడూ పెళ్ళికి వస్తున్నారుట. ఆ బస్సు బ్రేకులు పడక, లెవెల్ క్రాస్ దాటబోతున్నా యింజనుకి కొట్టుకున్నదిట. అందర్నీ ఆదాపుల

వున్న హాస్పటల్లో చేర్చారుట. తోడల్లుడు రత్నం ఎడ్రస్ చెప్పాడుట. వైరొచ్చింది. అత్తమామలు దుఃఖిస్తూ వెళ్ళమన్నది.

వాళ్ళిద్దర్నీ తెచ్చి, మంచివైద్యం చేయించాడు రత్నం. తలలో దెబ్బ అని తోడల్లుడు వాసూ, కడుపులో బాధ అని మరదలు శశీ గోలమానలేదు. వాసుకి తలయెముక చిట్లింది అపరేషన్ చేయాలి అన్నారు. శశికి అబార్షనయింది.

నయమైంది అనుకుని యింటికి తెచ్చాడు రత్నం. కాని వాసు అస్తమానం, "అన్నం తిన్నానా, స్నానం చేశానా?" అని అడుగుతూ వుంటాడు. కసిరితే కన్నీరు నింపుతాడు. యేడుపు మొహం పెడతాడు.

అత్తగారు వూరడిస్తూ అడిగింది.

"యెందు కేడుపొస్తుంది? మగబిడ్డవు గదూ?"

"యాక్సిడెంటు జరిగినప్పుడు ఇంపొటెన్సీ వచ్చింది." దీనంగా చూశాడు.

"అంటే యేమిటి?"

వాసు సిగ్గుతో తలవంచుకున్నాడు. 'నేనిక కాపరం చేయలేను. మీ అమ్మాయి లేచిపోతుంది."

శేషమ్మ నవ్వింది. దగ్గర్లోనే ఒక బెంగాలీ డాక్టరు సునీతా పుష్టి, మానసిక రుగ్మతలను పోగొట్టే, చికిత్సా కేంద్రము.

పారిన్‌రిట్టడ్ అని బల్లకట్టి కేంద్రం నడుపుతున్నది. కారూ, మేడా, ఆఫీసర్లు వస్తూవుంటారు. అవిడకు ఆంధ్రా పూరగాయ లంటే ప్రీతి. నిమ్మ, ఆవకాయా, వుసిరిక, టొమాటో అవకాయా పంపిస్తూ వుంటుంది శేషమ్మ.

వాసుని ఆ కేంద్రంలో చేర్పించింది శేషమ్మ, వాళ్ళే అన్నీ చూస్తామన్నారని చెప్పింది.

వాసూకి జబ్బుకన్న మకురుతన్నం, వెకిలి స్వభావం వున్నదని తేలింది. అవి నయంగావు. లొంగటం లేదని తాళ్ళ తో బాదారు. తాటలేచిపోయింది. వాసుకి తెలివి పెరిగింది. మంచిగావుండి స్టాఫ్‌కి కథలల్లి చెప్పాడు. వాళ్ళు అతను పారి పోయేందుకు సాయంచేశారు, అత్తగారు చంపించాలని చూస్తు న్నదనీ, తన ఆస్తి అంతా భార్యకే చెందుతుందనీ, అదీ లాభ మనీ నమ్మించాడు. నమ్మారు.

తల్లికూతురూ చూడపోయినారు, వాసులేడు స్టాఫ్ వీళ్లని నిందించారు. అతన్ని కన్నవారు వస్తే, పంపేశాము అన్నారు, "తల్లిదండ్రులకుంటుంది. మీకెందుకుంటుంది?"

ఇంటికెళ్లాడేమోనని వుత్తరం పడేశారు. ఇక్కడికి రాలేదని జవాబొచ్చింది. యేమైనాడో తెలియదు. అతని ప్రావిడెంటు ఫండ్, జీవితభీమా డబ్బూ శశికి చెందేట్టు చూడమని, ఒక ముసలి అడ్వొకేట్‌ని ఎంగేజ్ చేసింది శేషమ్మ. అల్లుడు రత్నం

కోసం చూస్తున్నది. అతను వసూళ్ళకెళ్లాడు. ఆఫీసులోనూ లేడు. శేషమ్మకి పోబడే గాని రాబడి లేకపోయేప్పటి. చీకాకూ, అహం పెరిగాయి.

రత్నం అసలు ఫాయదాలతో సహా వసూలుచేసి, డబ్బు పట్టుకువచ్చాడు. అత్తగారు పిచ్చిగ లాగా యెగురుతూ, అవాకులూ, చవాకులూ పేలింది. రూషణ కన్న హేళనా, నిందకన్న అపనిందా వినబడినై.

"కులగోత్రాలు, విచారించకుండా, కూడూ, గూడూ, కూతుర్నీ యిస్తే, యింటివాసాలు లెక్కపెడుతున్నావు. యెక్కడిది డబ్బు అక్కడ మాయంజేస్తున్నావు. నలుగుర్నీ పిలిచి, నోట్లో గడ్డిపెట్టిస్తా." నని రంకెవేసింది. కొట్టినంత పనిచేసింది.

రత్నం చలించలేదు, కిందబడి పొర్లింది. ముసుగు తొలిగిపోయింది. 'నన్నెవరేనాడాదుకున్నారు? యముడికిచ్చి పెళ్ళిచేసి గెంటారు తండ్రి. కూతురు, తనమొగున్నీ, కొడుకునూ సాకమని తన సుఖం తనుచూసుకున్నది. తిండికి తిమ్మరాజూ, పనికి పోతరాజూ యింట్లో తిష్ఠవేశాడు. నన్నందరూ వంచించేవాళ్ళే' అని శోకాలు పెట్టింది.

రత్నం బ్రీఫ్‌కేస్ తీసి డబ్బూ, రసీదులూ, అత్తగారి కందుబాటులో వుంచాడు. పెట్టె అల్మరులో పెడుతుండగా అత్తగారి శోకాలు కట్టుబడినై.

సరైనమందుపడితే టెంపరేచర్ తగ్గుతున్నట్టు అత్తగారు లేచికూచున్నది. తావళం వీపుమీద కెళ్ళింది. ముసుగు వేసు కోకుండానే, కాళ్లుజాపి కూచుని లెక్క జూసుకుంటున్నది.

'వంటింట్లో పళ్ళెంలో అన్నం పెట్టి వుంచాను, పోయితిను.' అన్నది. శశి యిదంతా చూస్తూ గోడకానిలబడింది.

రత్నం వంటింటివేపు వెళ్ళలేదు, వీధిగుమ్మంవేపు వెళ్లాడు బావ వెళ్ళిపోతున్నాడని తట్టింది శశికి.

"బావా! నేగూడా వస్తా. తీసికెళ్ళవూ? నాకు భయవేస్తు న్నది. నీలో మానవత్వంలేదా? నీకు జాలి లేదా?"

శేషమ్మ లేచి డబ్బు, వస్త్రాలు గాడ్రేజ్ బీరువాలో దాచి తాళం వేసింది. కూతుర్ని గుంజి లేవదీసింది.

అల్లుడితో అన్నది. "వేనిప్పుడేమన్నానని వెళ్ళి పోతు న్నావూ?"

రత్నం మెట్లు దిగాడు. కొడుకు గోపి అంతా తల్లిపోలిక తానే బడికి పోతానని మారాము చేసి బడికి వెళ్ళాడు. పలకా బలపం పట్టుకుని యెదురుగా వచ్చాడు.

"నాన్నా! కాగునింతం వచ్చింది. రాశానుచూడు. మేష్ట రు బొమ్మ కొనిచ్చాడు.

శేషమ్మ మనుమడి నెత్తుకుని వూగుతూ నిలబడింది.

కొడుకుని తీసికెళ్తే బెంగపడతానని చూశాడు రత్నం నిదానంగా అడుగులేస్తూ గేటు దాటాడు.

వెనకనించి శశిగొంతు, జాలిగా పిలుపు వినబడింది. 'బావా! నేను గూడా వస్తా.'

అత్తగారంటున్నది. "మాగొప్ప బావ, యెక్కడికేడుస్తాడే పిచ్చిదానా! తిరిగి తిరిగి డొక్కమాడి యిల్లు వెతుకుంటూ వస్తాడు వదలోపలికి."

## 6

శశికి బావతో వెళ్ళలేక పోయానే అనే వ్యథ తీవ్రమైంది. అన్నసీళ్లూ వర్జించింది. చెంపలమీద కన్నీటి చారికలూ, నిలబడి వీధివేపే చూస్తుంది.

శేషమ్మకు శశి అలివిగాలేదు. పని చేయదు. తాను చేయలేదు. రత్నంమీది కసి, శశిమీద జూపింది. తాటిచీపిరి తెచ్చి బాదింది.

శశి తల్లిని మంత్రిస్తున్నట్టు పెద్దకళ్ళు చేసి చూసింది. "బావను కులగోత్రాలు లేనివాడంటావా? నీ సారాయి దుకాణం నడపటానికీ, వడ్డీ వ్యాపారం చూడటానికి అవి అవసరమా? అన్ని అపరాధాలూ బావవేనా?" అన్నది.

తల్లి లెక్కచేయలేదు, అక్కడే నిలబడి, కతారు తీర్చి చూస్తున్న వారితో అన్నది.

'ఈ పిచ్చిముండను, రత్తాలు చేరిచాడు. ఇది వాడిని మరిగి, నాకెదురు తిరిగి, వాడిని వెనకేసుకొస్తున్నది. వెనక వచ్చిన చెవులుకన్న ముందు వచ్చిన కొమ్ములు వాడిట." అని మొహాన కొట్టింది.

'దారికి రాకపోతే, నిన్నూ కేంద్రంలో పెడతా, వాళ్ళే చూస్తారు నీ సంగతి.' అన్నది శశిని.

శశి తాచులాగా నిలబడింది. చెయ్యి వూపింది, 'ఇప్పుడే పెట్టు, అక్కడేనయం, పారిపోవటానికి సాయం అందుతుంది. ఇక్కడంతా అరణ్యరోదనం' అన్నది.

తల్లి యీసడించి చెయ్యి విసిరి తల తాటించింది.

'వూరుకోకపోతే వురిబెట్టుకోవే పిచ్చిదానా!'

తల్లి విషపునవ్వు శశిని రెచ్చగొట్టింది.

"రా. రా అన్నమాట నిలబెట్టుకో" అని తల్లిని లాగింది. తల్లికి విసుగేసి ఒక్కతోపు తోసింది.

శశి తూలుతూ పోయి స్తంభానికి తాకి పడిపోయింది.

చూచేవారిలో చైతన్యం కలిగింది. శృతి మించిందని పరుగునవచ్చి శశిని లేవదీయబోయారు. తలచిట్లి రక్తం చిమ్మింది. దెబ్బలకి మొహం పగిలి రక్తం.

అంతలోనే శేషమ్మకి దుఃఖం పెల్లుబికి వచ్చింది. చూడ చుట్టమూ మొక్కదైవమూ లేక తానెన్ని యాతనలనుభవించిందీ యేకరువు పెట్టించి. కొంగుముడి విప్పి డబ్బు అందిస్తూ,

'నాకు కాళ్లూ చేతులూ ఆడటంలేదు. డాక్టర్ని తెండి. నా అల్లుడు దీని గొంతులో మందు పోశాడు. నామీద మనసు విరిచేసి పనికి రాకుండా చేశాడు' అన్నది.

## 7

డాక్టర్ నాయుడు బతకనేర్చినవాడు, ఇచ్చిందేదో తీసుకుని, శశిని మామూలు మనిషిని చేశాడు.

"చెయ్యి చేసుకోకండి, దానివల్ల చెడు తప్పితే మంచి జరగదు. రత్నంగారిని పిలిపించండి. ఆయనే దయగా చూస్తూ దారికి తెస్తారు." సలహాయిచ్చి వెళ్లాడు.

శశికి అన్నీ అమిర్చిపెట్టి ముద్దు చేయలేకపోయింది తల్లి చేయటం యిష్టంలేదు గూడాను.

"అన్నం వండుకు తిను, పాపవా? తండ్రిపోలిక. అమ్మో! దరిద్రుడు, యముడు. వున్నన్నాళ్లూ గొడ్డుచాకిరీ చేయించాడు యేనుగతిండీ, కాల్చుకు తిన్నాడు." అన్నం పళ్ళెం ముందుంచుతూ అన్నది.

శశి అన్నంవంకా తల్లివంకా మార్చి మార్చి చూసింది ముట్టుకోలేదు. తల్లి కుదిలించి నవ్వింది. శశి ఒక్క విదిలింపు విదిలించి వీధిలోకి పోయి కూచున్నది. రాత్రి పన్నెండయినా రాలేదు. తల్లికి నిద్ర ముంచుకు వస్తున్నది. గోపీని తెచ్చింది

'పిన్నీ! కాఫీతాగు' అని కప్పు నోటికందించాడు. కప్పు అవతలుంచి వాడిని కావలించుకుని యేడిచింది శశి.

యిఁటెదుటి యేపసెట్టుకు యేలాడుతుండె బిడ్డ. యెంత ధైర్నమో, డాట్రుబాబు సెప్పినాడూ."

'పురెట్టుకున్న మర్నిమిసంలోనే పేణాలు పోయినై. యెక్కువగా బాధలేకుండా పోయినాది బిడ్డ.' .'

"పోలీసు లేమన్నారు రా. మా వూరురా మంచి మొక్క జొన్న యిప్పిస్తా."

"బుర్ర ఖరాబై, యేమి చేస్తున్నాదో తెలుసుకోకుండా యీ పని సేసినాది. అని రాసుకెల్లారు బాబూ! తప్పక తవుఁరి కాడి కొస్తా."

ఒక పెద్దమనిషి అయోమయంగా చూస్తూ అడిగాడు.

'వూరు వూరంతా అంతిమయాత్రకు హాజరైందీ. ఇంత మందికీ యీ అమ్మాయి తెలుసూ, రాజకీయాల్లో దూరిందా కూతురూ?'

కూతురుగాదు బాబూ తల్లి. తల్లి తెలుసు వూరందరికీ. ఓటీ యిస్తాది, బిజినేసుంది గదూ బాబూ, శానామంది కామెతో పని బడతాది.

## 8

వాసు డబ్బు శశికి చెందింది. తనకు చెందిన డబ్బు తన తల్లికి చెందాలని శశి రాసిన దస్తావేజు, సంతకం సాక్ష్యం చూపించ గలిగింది, శేషమ్మ లాయరు సాయంతో డబ్బు చేతు

లో కొచ్చింది. శేషమ్మ పెద్దరాగం తీసింది. కూతురు గుణగ ణాలు పురాణంలాగా చెప్పింది. ఊరడించారు. తలూపుతూ విన్నారు. కొన్నాళ్లు మేసి, వెళ్ళిపోయారు చుట్టాలు.

రత్నం రెండేళ్ళు మౌనంగా భారంగా సెట్టాడు. సిరి మరుపు రాదు. కొడుకు గుర్తొచ్చేవాడు, రామేశ్వరంలో వున్న చిన్న నాయనమ్మను చూడ వెళ్లాడు. ఆమె దత్తపుత్రుడు టైఫాయడ్ వచ్చి పోయాడు. ఆమె వయస్సు తొంభై, లేవలేదు. కోడలు తన పిల్లల్ని తీసుకుని బెడవాడలో వున్న తనవారి వద్దకు వెళ్ళిపోయింది, చిన్న నాయనమ్మ రత్నాన్ని పోనీయలేదు. రత్నమే వంటచేసి అన్నం తినిపించేవాడు గీత చదివి వినిపించాడు. ఆమె సంతోషంగా పోతూ అన్నది.

"నాయనా! రత్నా! నువే కొడుకువి. నా పొలం నీకు చెందేట్టు వ్రాశాను. నావి కాసిని మోటునగలు నాతల్లి పెట్టినవి వున్నాయి. అవీ నీవే. నా చివరిరోజులు సుఖశాంతులు చూశాను. అనాయాసంగా పోతున్నా" అని తలమీద రాచింది.

రత్నం, నాయనమ్మ అపర కర్మలు శాస్త్రీయంగా చేశాడు. పాతనగలు అమ్మితే పదివేలు వచ్చినై. బాంక్‌లో జమ కట్టాడు. డ్రాఫ్టురాసి, ఒక లాయరు ద్వారా అత్తగారికి కందేట్టు చేశాడు. గోపీ మైనరు, అమమ్మ గార్డియన్. గోపీ ఆ డబ్బుతో చదువుకుంటాడని చెప్పమన్నాడు.

తల్లి మూతివిరిచి, ముక్కు నలుపుకుని, వెకిలి నవ్వునవిం ది. మనుమడిని చంకనేసుకున్నది.

"నీకు దిక్కున్న చోటికి పో!" అని లోపలికెళ్ళి తలుపు గడియ పెట్టింది.

పొద్దున్నే శేషమ్మ పెట్టిన పెడబొబ్బలకి, యిల్లు వీధీ జనంతో నిండిపోయింది. టెలిగ్రాము విచ్చారు. పక్కింటివారి ఫోను వాడారు. ట్రంక్ కాల్స్ వెళ్ళిసై. అయినవారు పరుగెత్తు కొచ్చారు. గడుసుదేరినవారు, ఫోనులోనే పూరడించారు.

'మనసు చిక్కబట్టుకో, కష్టమొచ్చినప్పుడే, నిలదొక్కు కోవాలి. వచ్చేస్తున్నాము, కేసు కాకుండా చేస్తాము, డబ్బును మించిన దైవం లేదు.

విమానయానం చెయ్యాలని సరదా వున్నవారు, ప్లేనులో వచ్చి, స్వంత కారులో వచ్చారు. కొంతమంది తమ తాహతు కొద్దీ మెయిల్లోనూ. యెక్స్‌ప్రెస్‌లోనూ వచ్చారు.

శేషమ్మ తన గుండు వీలైనంతమంది ఒడిలోపెట్టి యేడు స్తూ, తన నిర్దోషిత్వాన్నీ నిస్సహాయితను చెప్పుకున్నది.

పోలీసుశాఖకూ, అడ్వొకేట్‌కీ, పొరుగునవున్న ఫ్రెండ్సు యింట్లో భోజనం అమర్చింది శేషమ్మ.

బంధుబలగం వండుకు తిన్నారు.

అందమైన టాక్సీ పట్టుకొచ్చారు. పూలదండలతో అలం కరించారు. ఇహ లోకంలో గెలవ లేననుకున్న శశిని, పరలోకా

నికెళ్ళి పోయిన శశి శరీరాన్ని, ఆకారులో వుంచి రుద్రభూమి వేపు ప్రయాణమైనారు.

ఒక కూలివాడు చుట్ట తాగుతూ, కారు సెట్టుతూ, కుడిచేత్తో తలపాగా సెట్టుకుంటూ అన్నాడు.

'మా గొప్పకూతురు బాబూ! అచ్చరాలా తల్లి సెప్పినట్టు సేసినాది. అది ఆత్మహత్యా యెలా అవుతాది బాబూ! హత్యే అవుతాది. బంగారమంటి బిడ్డ'

ఒక చుట్టానికీ, మరో బంధువుకీ కుతూహలం కలిగింది. వాళ్ళకు వివరం తెలియదు.

"యెం చెప్పింది రా తల్లీ?" కారు సెట్టుతున్నారు.

'తవఁరికి తెల్దా? ఇంతవర్కుయిన లేదా? యెవురూ సెప్పనే లేదా?' వాడి కళ్ళు తడి అయినాయి. తువాలుతో మొహం అద్దుకున్నాడు.

"లేదురా, వినలేదు. యెవరూ చెప్పలేదింత వరకూ, నీది మంచి మనసురా. సిగరెట్ ఇంద."

ఇంకా యిద్దరు గ్రామీణులు వచ్చారు, వాళ్ళకు గూడా సిగరెట్లు అందాయి. గుండెను మండేట్టు పొగపీల్చి, ముక్కులోంచి పొగవదిలారు.

"పురెట్టుకోమన్నది బాబూ! యీ సెవులతో యిన్నాము. మాతోపాటింకా యిన్నవాళ్ళున్నారు. తెల్లారేసరికి, యీధిలో

ఈ వార్త పొగలాగా వూళ్లోకి వెళ్ళింది. అందరూ వచ్చి సంతోషం వెలిబుచ్చారు. రత్నం యోగ్యుడు మంచివాడు, కర్తవ్యం తెలిసినవాడన్నారు.

శేషమ్మ కామాటలు వెగటుగా తోచినై. పెదిమలు విరిచింది. "ఇక్కడెవలూ తిండిలేక మాడటం లేదు, తన దోవ తను చూసుకున్నాడు, మంచి వుద్యోగం దొరికింది గాబోలు, యెవత్తో అంది వుంటుంది, దానికి వెరిచి కొడుకును తీసికెళ్లానికి రాలేదు" అన్నది.

తోటికోడలన్నది, 'హార్బర్‌లో కూలీగా వెళ్లాడుట రత్నం అది మంచి వుద్యోగమా?'

శేషమ్మకు అల్లుని మీద కోపం పోయింది, కూలివాడుగా అఘోరిస్తున్నందుకు మనసు చల్లబడింది.

"బికాం వుండగా, కూలీ యేం ఖర్మ?" అన్నది.

చాకలిరామి యిస్త్రీగుడ్డలమూట కిందబెట్టి, నిలబడి అంతా విన్నది.

'వొయసెక్కువన్నారుట అమ్మగారూ, యేది యేమైనా, యింక రత్నం బాబు మీదరికి రారు. మీరు యేరుదాటి తెప్ప తగలేస్తారని, బాబుకి తెలుసు, గోపీబాబు గూడా పెద్దోడు కాంగనే, తండ్రికాడికే యెల్లిపోతారు, అదినిబద్ధి' అనేసి, చేయితిప్పి చీర దులుపుకుంటూ వెళ్ళిపోయింది.

[[[○]]]